
స్విమ్స్ డైరెక్టర్, వీసీగా జగదీష్



తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) డైరెక్టర్, వీసీగా డా. గుడారు జగదీష్ నియమితులయ్యారు. ఈ మేరకు తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. డా. ఆర్‌వీకుమార్ మూడేళ్ల పదవీకాలం మంగళవారం ముగియడంతో పూర్తి అదనపు బాధ్యతలతో ఆయన్ను నియమించారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు లేదా రెగ్యులర్ నియామకం జరిగే వరకు ఆ పదవిలో కొనసాగాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన గురువారం బాధ్యతలు చేపట్టనుండటంతో స్విమ్స్ డీన్ డా. అలోక్ సచన్ తాత్కాలిక బాధ్యతలు తీసుకున్నారు.

స్విమ్స్ ఏర్పాటులోనూ కీలకపాత్ర: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హైదరాబాద్ నిమ్స్ తరహాలో రాయలసీమ ప్రజలకు అత్యాధునిక వైద్యం ఉచితంగా.. తక్కువ ఖర్చుతో అందించాలనే సంకల్పంతో నెలకొల్పిన స్విమ్స్ ఏర్పాటులోనూ డా. జగదీష్ కీలకపాత్ర పోషించారు. అప్పటి తితిదే సీఎంవో డా. వేణుగోపాలరెడ్డితో కలిసి చెన్నైలోని కార్పొరేట్ ఆసుపత్రులపై అధ్యయనం చేశారు. ప్రభుత్వ రంగానికి సరిపోయేలా స్విమ్స్ ప్రాథమిక నమూనా, ప్లాన్ తయారులో కీలకంగా వ్యవహరించారు. తితిదేలో నాలుగు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలు, బర్డ్ ఆసుపత్రిని నడిపిస్తున్న తీరును గుర్తించిన తితిదే ఆయన నియామకం దిశగా నిర్ణయం తీసుకుంది. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం.. నిపుణులైన వైద్యుల సేవలు.. పారదర్శకమైన నిర్వహణను అందుబాటులోకి తెచ్చి స్విమ్స్‌ను ఓ సంజీవనిగా మార్చడమే తన లక్ష్యమని డా. జగదీష్ 'న్యూస్‌టుడే'కి తెలిపారు. క్లిష్టమైన వ్యాధుల చికిత్స నిమిత్తం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సేవలు మెరుగుపరచనున్నట్లు పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ వైద్యనిలయంగా స్విమ్స్‌ను తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు.

సాగు.. ఆగు..!

✦ రబీ ముందస్తుపై అంతర్మథనం



గుంటకింద పల్లె చెరువులో కనుచూపు మేర కన్పించని నీటి జాడ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముందస్తు రబీ సీజన్ దృష్ట్యా రైతులు సాగు చేసేందుకు సాహసించడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో వర్షం జాడ కన్పించడం లేదు. చెరువులన్నీ ఖాళీ అయ్యాయి. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లు, బావులపైనా ఆశలు సన్నగిల్లాయి. ముందస్తు రబీ సందడి ఎక్కడా కన్పించడం లేదు. రానున్న పరిస్థితిపై రైతులు అంతర్మథనంతో ఆవేదనకు గురవుతున్నారు.

ముందస్తు ఆశలు గల్లంతు

రబీ సీజన్ ప్రారంభానికి ముందుస్తుగా రైతులు సాగుకు సన్నద్ధమయ్యేవారు. ప్రధానంగా అడపాదడపా పడుతున్న వర్షాలతో బోర్లు, బావుల్లో సమృద్ధిగా నీటి నిల్వలు ఉండేవి. వాటిని రైతులు వినియోగించుకోనేవారు. ఇప్పుడా పరిస్థితి కన్పించడం లేదు. సాధారణంగా గత రబీ సీజన్‌లో ముందస్తుగా వర్షాలు పడటంతో విస్తారంగా పంటలు సాగు చేశారు. సాధారణ విస్తీర్ణం 93,194 హెక్టార్లు కాగా, గత సీజన్‌లో 1,19,075 హెక్టార్లల్లో సాగయ్యాయి. అయితే ఈ దఫా ముందస్తు సందడి ఎక్కడా కన్పించడం లేదు. కనీసం సెప్టెంబరు నుంచైనా ఆశించిన రీతిలో వర్షాలు పడతాయన్న ఆశ లేకపోవడంతో రైతుల్లో నైరాశ్యం పెరుగుతోంది.

రబీ సాధారణ సాగు:	93,194 హెక్టార్లు
గత సీజన్‌లో సాగైంది:	1,19,075 హెక్టార్లు
చెరువుల సంఖ్య:	2421
పూర్తిగా ఖాళీ :	2079

వర్షించని మేఘం

సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాలు కురుస్తాయని ఆశతో బోర్లు, బావుల సాగుబడి ఉన్న రైతులు సాగు చేపట్టి కళ్ల ముందే పంటలు ఎండబెట్టుకోవాల్సి వచ్చింది. జూన్ ఒకటి నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 198.26 మిల్లీమీటర్లు కాగా ప్రస్తుతం కురిసింది కేవలం 103.25 మిల్లీమీటర్లు మాత్రమే.

ఆగమనే చెబుతున్న అధికారులు

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు పంటల సాగుకు సన్నద్ధం కావద్దని చెప్తున్నారు. అంతంతమాత్రంగా ఉన్న సాగునీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటలు వేయరాదని, వర్షాలు సమృద్ధిగా పడ్డాక ముందుకు సాగాలని వ్యవసాయ శాఖ అధికారులకు రైతులకు సూచనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది.

రాయల కోటకు జీవం



అగర్తకాల్వ ప్రహరీ పనులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని రాయలవారికోటలో పురాతన కట్టడాల పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. తొలుత కోటకు రక్షణ కవచంగా ఉన్న అగర్తకాల్వ ప్రహరీపై దృష్టి సారించారు. పరిసరాలు ముళ్లపొదలతో నిండిపోవడంతో వాటిని తొలగించారు. రాతి కట్టడాలు అక్కడక్కడ పడిపోగా పునర్నిర్మాణ పనులు చేపట్టారు. యంత్రాల సాయంతో బండలను క్రమపద్ధతిలో చేర్చుతున్నారు. నిర్మాణ పనులను పురావస్తుశాఖ అధికారి (సీఏ) బాలకృష్ణారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఫొటో, వీడియోల రూపంలో కేంద్ర పురావస్తుశాఖ అధికారులకు పంపిస్తున్నారు.

ప్రతి మంగళవారం శుభ్రత దినోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించేందుకు తితిదే ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈవో ఎం. రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆదేశాలతో తిరుమలలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఇకపై ప్రతి మంగళవారం క్లీనింగ్ డే నిర్వహించాలని నిర్ణయించింది. భక్తుల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. ప్రతి మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు మూసివేసి శుభ్రం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఏఈఈ పరీక్షలకు 81% హాజరు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న నియామక పరీక్షల్లో మూడో రోజు మంగళవారం 81% అభ్యర్థులు హాజరయ్యారని సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి ఓ ప్రకటనలో తెలిపారు. 27 కేంద్రాల్లో నిర్వహించిన ఎలక్ట్రానిక్స్ పరీక్షకు 5,120 మందికిగాను 4,040 మంది హాజరయ్యారని, టెలికాం పరీక్షకు 4,764 మందికిగాను 3,967 మంది హాజరయ్యారని ఆయన వెల్లడించారు.

నేడు అమ్మవారికి ఏకాంత పూజలు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో మంగళవారం అన్ని సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. సన్నిధివీధిలో నివాసం ఉంటున్న మిరాశీ కుటుంబానికి చెందిన మహిళ సోమవారం మృతి చెందడం, ఆమె కుటుంబ సభ్యులు అమెరికా నుంచి రావడం ఆలస్యం కావడంతో రెండోరోజు కూడా పూజలు లేకుండానే ఏకాంతంగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఆమె అంతిమ సంస్కారాల అనంతరం తిరిగి పూజలు పునఃప్రారంభించనున్నారు. మధ్యాహ్నం మూడు తరువాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తితిదేలో 19 మందికి దఫేదార్లుగా పదోన్నతి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో ఆఫీస్ సబార్డినేట్‌లుగా విధులు నిర్వహిస్తున్న 19 మందికి దఫేదార్లుగా పదోన్నతి కనిపిస్తూ దేవస్థానం ఉన్నత అధికార యంత్రాంగం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ఓఆర్ పెండింగ్‌తో గత 8 సంవత్సరాలుగా దేవస్థానంలో పదోన్నతులు లేక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించి సబార్డినేట్ అంశానికి సంబంధించి పదోన్నతులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని పట్ల ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం
శ్రీశైలం, నంద్యాల జిల్లా
SRISAILA DEVASTHANAM
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
ఆర్.సి.నెం.హెచ్3/468339/2026, తేది.21.08.2026
శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం, శ్రీశైలం నందు ఒక సంవత్సరం (తేది.01.10.2026 నుండి 30.09.2027) కాలపరిమితికి అవసరమైన విడిపూలు, పూల మాలలు సరఫరా చేసి అలంకరించుటకు గాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు పిలవడమైనది.
టెండర్ల యందు పాల్గొను వారు వెబ్ సైట్ www.apeprocurement.gov.in (or) tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఇతర వివరములకు సెల్.నెం.9493623087
శివకార్యంలో..: M.SREENIVASA RAO
EXECUTIVE OFFICER

ఇండియన్ బ్యాంక్ Indian Bank మంగళం బ్రాంచ్
ప్లాట్ నెం.6, గరుడాద్రి నగర్, కరకంబాడి రోడ్డు, తిమ్మినాయుడుపాలెం, తిరుపతి, ఫోన్: 99526 06118
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, మంగళం శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది. 29-09-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. 24.08.2026 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ.1,67,28,514/- (ఒక కోటి అరవై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే). ఈ మొత్తంపై 25.08.2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు & వ్యయాలు అదనంగా వర్తిస్తాయి.
ఋణగ్రహీత: 1.మెసర్స్ హర్ష ట్రేడర్స్, డోర్ నెం.1-2-273 & 1-3-279, ప్రకాశం రోడ్, తిరుపతి -517501. 2. శ్రీ పడిగ వీరాంజనేయులు, తండ్రి: పి.పాలేటి, 6/7, యడపల్లి, బొట్లచెరువు, కడప-516269. 3. శ్రీమతి పడిగ కవిత, భర్త: పడిగ వీరాంజనేయులు, కురవపల్లి, యండపల్లె, రాయచోటి, కడప-516269.
తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు: 1వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, ప్రకాశం రోడ్ కమర్షియల్ ఏరియా టౌన్ సర్వే నెం.1406, 1409, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.1012004881, డోర్ నెం.1-2-273 స్థలంలో నిర్మించిన RCC గది, మరియు మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.1012004881, డోర్ నెం.1-3-279.
హద్దులు: తూర్పు: వెంకటముని ఇల్లు, పడమర: ఎస్.జిలానీ ఇల్లు, ఉత్తరం: కె. మహబూబ్ బాషా, ఎం.ఎస్. మహమ్మద్ అలీ ఆస్తి, దక్షిణం: ప్రకాశం రోడ్ & ఎస్.ఎం.షరీఫ్ షాపు.
స్థలం కొలతలు: తూర్పు-పడమర దక్షిణ వైపు: 41అ. లేదా 12.505 మీ., తూర్పు-పడమర ఉత్తర వైపు: 42అ.లేదా 12.81 మీ., ఉత్తర-దక్షిణ తూర్పు వైపు: 28అ. లేదా 8.540మీ. ఉత్తర-దక్షిణ పడమర వైపు: 29.6అ.లేదా 8.997మీ. విస్తీర్ణం 1193.125చ.అ. లేదా 132.56చ.గ. ఈ స్థలంలో 1193.125చ.అ. విస్తీర్ణంలో నిర్మించిన RCC కమర్షియల్ గదులు 3, వాటికి సంబంధించిన తలుపులు, డోర్ ఫ్రేములు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ వైరింగ్, విద్యుత్ సర్వీస్, పై అంతస్తుకు మెట్లు, ఈజ్‌మెంట్ హక్కులు మొదలైనవి, అలాగే అక్కడ ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సహా.
2వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, పెద్దబీడ్ల చావిడి ప్రాంతం, టౌన్ సర్వే నెం.1409లో గల స్థలంలో నిర్మించిన RCC గది, డోర్ నెం.1-3-279. హద్దులు: తూర్పు: కె. మహబూబ్ బాషా, ఎం.ఎస్. మహమ్మద్ అలీ గారి ఆస్తి, పడమర: మునిసిపల్ సందు, ఉత్తరం: ఎస్.మస్తాన్, ఎస్.సాదిక్ బాషా గారి ఇల్లు, దక్షిణం: ఎస్.జిలానీ, ఎస్.ఖలీల్ గారి ఇల్లు. స్థలం కొలతలు: తూర్పు-పడమర: 29 అ. లేదా 8.839 మీ., ఉత్తర-దక్షిణం: 29 అ.లేదా 8.839మీ., విస్తీర్ణం 841 చ.అ. లేదా 93.44 చ.గ., అందులో 477చ.అ. లేదా 53 చదరపు గజాల స్థలం.
3వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, ప్రకాశం రోడ్ కమర్షియల్ ఏరియా, టౌన్ సర్వే నెం.1405లో స్థలంలో నిర్మించిన RCC గది, డోర్ నెం.1-2-272/బి, అసెస్‌మెంట్ నెం.1012004880. హద్దులు: తూర్పు: వెంకటముని శెట్టి గారి ఇల్లు, పడమర: జిలానీ గారి ఆస్తి మరియు 1 అడుగు వెడల్పు సందు, ఉత్తరం: 2వ ఐటమ్ ఆస్తి, దక్షిణం: ప్రకాశం రోడ్. స్థలం కొలతలు: తూర్పు-పడమర ఉత్తర వైపు: 9½అ.లేదా 2.897మీ., ఉత్తర-దక్షిణ తూర్పు వైపు: 5¼అ.లేదా 1.601 మీ., ఉత్తర-దక్షిణ పడమర వైపు: 6¼అ.లేదా 1.906మీ., స్థల విస్తీర్ణం 54.62 చ.అ. లేదా 6.06చ.గ.
విస్తీర్ణం 1203.62 చదరపు అడుగులు లేదా 133.73 చదరపు గజాలు. ఇందులో 1203.62 చదరపు అడుగుల RCC షాపులు, 54.62 చదరపు అడుగుల RCC మొదటి అంతస్తు షాపులు మరియు 54.62 చదరపు అడుగుల RCC రెండవ అంతస్తు షాపులు, వాటికి సంబంధించిన అన్ని తలుపులు, డోర్ ఫ్రేములు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ వైరింగ్, విద్యుత్ సర్వీస్, పై అంతస్తుకు మెట్లు, అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో ఈజ్‌మెంట్ హక్కులతో కలదు.
రిజర్వు ధర: రూ. 2,09,00,000/-, ధరావతు: రూ. 20,90,000/-, బిడ్ పెంపుదల:రూ.1,00,000/-, ఆస్తి ఐడి. IDIB7561005908
పై ఆస్తులపై ఋణభారాలు : లేవు
ఇ-వేలం తేది మరియు సమయం : 29-09-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల వరకు
బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt Ltd వారి వెబ్‌సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్:8291220220. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు EMD స్టేటస్ కొరకు support.baanknet@psballiance.com కు ఈ-మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు, ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు: 82912 20220 ను సంప్రదించండి. https://baanknet.com నందు ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన ఆస్తి ఐడి నెం.ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడినది.
తేది : 25.08.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పదివేల ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ

తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సోమవారం అర్ధరాత్రి 12.15 గంటలకు పదివేల ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేశారు. వీరికి బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లే భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు. టోకెన్లు జారీ చేసిన గంట వ్యవధిలోనే పూర్తయ్యాయి. తిరుపతిలోని మూడు కేంద్రాల వద్ద ఇచ్చే టోకెన్లను గురువారం దర్శనానికి సంబంధించి బుధవారం ఇచ్చే టోకెన్లను రద్దు చేశారు. భక్తులను నేరుగా సర్వదర్శనాలకు అనుమతించేలా దేవస్థానం ఈ చర్యలకు ఉపక్రమించింది. బుధవారం సెలవు కావడం, గురువారం గురుపౌర్ణమి నేపథ్యంలో ఆదివారం వరకు భక్తుల రద్దీ కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి



యూటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షను రద్దు చేయడానికి ప్రయత్నిస్తూనే, ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన టెట్లో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడారు. సాధారణ టెట్‌లాగే నోటిఫికేషన్ వచ్చిందని, దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే విద్యాశాఖ మంత్రి కలుగజేసుకుని ఉపాధ్యాయులకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షుడు దండు రామచంద్రయ్య, సహ అధ్యక్షుడు ఎల్లంటి గీతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వయ్యాల మధు తదితరులు పాల్గొన్నారు. ❖ ఆపస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు తూకివాకం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుభాష్‌చంద్రదాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీతో కలిసి నిరసన తెలిపారు. విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏజీవీ రమణరావుకు అమరావతిలో వినతిపత్రం సమర్పించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

పతకాల వేటలో.. లక్ష్యాల బాటలో..!

❖ అమరావతి ఛాంపియన్‌షిప్‌లో మన ఆణిముత్యాలు

తిరుపతి (క్రీడలు, విద్య), న్యూస్‌టుడే: తిరుపతి వేదికగా జరుగుతున్న అమరావతి ఛాంపియన్‌షిప్- 2.0లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు రాణిస్తున్నారు. కబడ్డీ, యోగా, ఖోఖో వంటి క్రీడాంశాల్లో ఉత్తమ ప్రతిభతో మెరుస్తున్నారు. వారిని 'న్యూస్‌టుడే' పలకరించింది.

నాన్న కల నెరవేర్చే దిశగా..



మాది కబడ్డీ కుటుంబం. సదుంలోని వినాయక కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్నా. నాన్న పేరు శ్రీనివాసులు, అమ్మ గుల్జార్. పదికిపైగా జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు. నాన్నకు క్రీడాకోటాలో తపాలా శాఖలో ఉద్యోగం లభించింది. అమ్మ డీఎస్సీకి సన్నద్ధమవుతోంది. వారి స్ఫూర్తితో నేను, నా ఇద్దరు చెల్లెళ్లు కబడ్డీ క్రీడాకారులుగా రాణిస్తున్నాం. నేను ఇప్పటివరకు ఐదారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఒకసారి జాతీయస్థాయి పోటీలో రాణించా. గతేడాది కర్నూలులో జరిగిన అండర్-17 పోటీలో 'బెస్ట్ రైడర్' అవార్డు వచ్చింది. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో సబ్ జూనియర్స్ జాతీయ శిబిరంలో పాల్గొన్నా. ఇండియాకి ఆడాలనేదే నాన్న కల. దానిని తప్పక నెరవేరుస్తా. **- ధరణీధర్, సదుం**

జాతీయస్థాయిలో ఆడాలని



తితిదే శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నా. తల్లి వనజాక్షి ప్రైవేటులో, తండ్రి ఎస్. ఉమాపతి ఎయిర్‌పోర్ట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. హాకీ మీద మక్కువతో ఐదేళ్లుగా మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నా. 2023లో అనంతపురం, 2024లో ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తాచాటా. జాతీయ క్రీడల్లో ఆడాలనే లక్ష్యంతో తిరుపతిలో జరుగుతున్న పోటీల్లో తిరుపతి జట్టు తరఫున పాల్గొంటున్నా. **– యోగి, తిరుపతి**

ఖోఖో ఆటతో..



ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నా. అమ్మ వసంత, నాన్న నారాయణ. వారు పాకాల రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్నారు. పాఠశాలలో సీనియర్ క్రీడాకారుల స్ఫూర్తితో ఏడాదిగా ఖోఖో ఆడుతున్నా. మొదటిసారిగా నా ప్రతిభను నిరూపించుకోవడానికి అమరావతి ఛాంపియన్‌షిప్ వేదికగా మారింది. నియోజకవర్గ, జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. జట్టులో ఉత్తమ అటాకింగ్‌తో ప్రశంసలు అందుకుంటున్నా. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయస్థాయిలో రాణించాలన్నది లక్ష్యం. **- పద్మ, పాకాల**

అంతర్జాతీయ వేదికపై ప్రతిభ

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. అమ్మ శ్రీలక్ష్మి, నాన్న చంద్రశేఖర్. శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పాఠశాల గురువు సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో నాలుగేళ్లుగా యోగా సాధన చేస్తున్నా. శ్రీమలయాళ సద్గురు సేవా సమాజంలో శిక్షణ పొందుతున్నా. కైలాసాసన, కౌండిన్యాసన వంటి క్లిష్టమైన ఆసనాలు అవలీలగా వేస్తా. గతేడాది విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర పోటీల్లో రెండో స్థానం, బాపట్లలో జరిగిన ఐవైఎఫ్ జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం, ఈ ఏడాది విజయవాడలో జరిగిన యోగాంధ్ర పోటీల్లో మూడో స్థానం, ఈఏడాది మే 16 నుంచి 20వ తేదీ వరకు విదర్భ అసోసియేషన్ ఆధ్వర్యంలో మలేషియా వేదికగా జరిగిన అంతర్జాతీయ పోటీలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించా. **- చీమలమర్రి దీపిక, తిరుపతి**



మామిడి తోటల్లో సస్యరక్షణ అవసరం



జిల్లా ఉద్యాన శాఖ అధికారి జయభరత్ రెడ్డి, పక్కన అధికారులు, శాస్త్రవేత్తలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో కాయల కోత అనంతరం సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జయభరత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శెట్టిగుంటలో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సందీప్‌నాయక్, కోడూరు ఉద్యాన అధికారి వెంకటభాస్కర్, ఏడీఏ మణి, ఏవో సందీప్ పాల్గొన్నారు. మామిడి తోటల్లో కొమ్మల కత్తిరింపు, ఎరువులు, పురుగు మందుల యాజమాన్యాలపై వివరించారు. రాయితీ పథకాలు తెలియజేశారు. మామిడికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగును పరిశీలించాలని చెప్పారు.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చంద్రగిరి, న్యూస్‌టుడే: స్థానిక యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నిరుద్యోగ పురుషులకు 'రెఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ మరమ్మతులు, సర్వీసింగ్'పై సెప్టెంబరు 1వ తేదీ నుంచి నెలరోజులపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎన్. చంద్రశేఖర్ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదో తరగతి చదివిన 19-50 ఏళ్లలోపు పురుషులు అర్హులన్నారు. వివరాలకు 79896 80587, 91775 43543, 63017 17672లో సంప్రదించాలని ఆయన కోరారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటల సమయం

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లలో నిండిపోయి కృష్ణతేజ వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. వీరికి 10 గంటల్లో, రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. శ్రీవారిని సోమవారం 77,085 మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ. 4.61 కోట్లు లభించింది.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డి, కర్ణాటక ఎమ్మెల్సీ డాక్టర్ టీఏ శరవణ, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్ పేరేపి, తెదేపా నాయకుడు దాసరి జ్వాలచౌదరి దర్శించుకున్నారు.

స్విమ్స్ వైద్యవిద్య ప్రవేశాలు మొదలు



ప్రవేశపత్రం అందజేస్తున్న సంచాలకులు ఆర్‌వీ కుమార్ తదితరులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ - శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో 2026-27 వైద్యవిద్యార్థుల ప్రవేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నీట్ పీడబ్ల్యూడీ విభాగంలో ర్యాంకు సాధించిన చిత్తూరుకు చెందిన ఎం.ఎల్. భావన ఎంబీబీఎస్ కోర్సులో మొదటి అడ్మిషన్ తీసుకున్నారు. ప్రవేశపత్రాన్ని స్విమ్స్ సంచాలకులు డా. ఆర్‌వీ కుమార్, ప్రిన్సిపల్ డా. ఉమామహేశ్వరరావు అందజేశారు. వైస్‌ప్రిన్సిపల్ డా. విజయలక్ష్మి, డా. శర్వాణి పాల్గొన్నారు.

సీనియర్ డీసీఎంగా ఉద్యోగోన్నతి



సత్యనారాయణ

తిరుపతి (రైల్వే), న్యూస్‌టుడే: గుంతకల్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (డీసీఎం)గా తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం దక్షిణకోస్తా రైల్వే సహాయ పీవో శ్రీనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి స్టేషన్ డైరెక్టర్ స్థానంలో మరో అధికారి నియామకం అయ్యేవరకు లేదా మూడునెలల కాలపరిమితి వరకు సత్యనారాయణ అదనపు బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

వరకట్నం వేధింపుల కేసులో.. భర్తకు మూడేళ్ల జైలు



పోలీసులతో నిందితుడు ఉమాపతి

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: వరకట్నం వేధింపుల కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం స్థానిక ఆరో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి.హరిత తీర్పు చెప్పారు. ఏపీపీ బాలాజీ కథనం మేరకు వివరాలిలా.. రేణిగుంట మండలం అల్లికేశం గ్రామానికి చెందిన ఉమాపతి ట్రాక్టర్ డ్రైవరుగా పని చేస్తున్నాడు. 2012లో ఇతనికి గుణవతి అలియాస్ కోమతితో వివాహం జరిగింది. ఈ క్రమంలోనే గుణవతికి భర్త నుంచి వరకట్న వేధింపులు అధికమయ్యాయి. వేధింపులను భరించలేక 2017లో గుణవతి అనుమానాస్పదంగా మృతి చెందారు. ఘటనపై పోలీసులు భర్త ఉమాపతి, అత్త మునెమ్మలపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. పూర్వపరాలను పరిశీలించిన పిదప వరకట్న వేధింపుల కేసు రుజువుకావడంతో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా రెండు నెలలు సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి దుర్మరణం



వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: సొంతింటి కల నెరవేరకనే విధి వక్రించి మృత్యువు ప్రమాదం రూపంలో ఓ గిరిజన యువకుడ్ని బలి తీసుకుంది. ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. నూతన గృహానికి టైల్స్ కోసం భార్యతోపాటు శ్రీకాళహస్తికి వెళ్లి, తిరుగుప్రయాణంలో ఉండగా కారు ఢీకొని మండలంలోని వెంకటేశ్వర గిరిజనకాలనీకి చెందిన కటారి వెంకటేష్(29) మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పాండూరు పంచాయతీ వెంకటేశ్వర గిరిజనకాలనీకి చెందిన కటారి వెంకటేష్, శిరీషా దంపతులు. వారు ఇటీవల నూతన గృహం నిర్మించుకున్నారు. టైల్స్ తెచ్చేందుకు బైక్‌పై శ్రీకాళహస్తికి వెళ్లి వస్తుండగా బీఎన్‌కండ్రిగ మండలం తలారివెట్టు సమీపంలో కారు ఢీకొంది. ప్రమాదంలో దంపతులు గాయపడ్డారు. భర్త వెంకటేష్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శిరీషా తీవ్రగాయాలతో చికిత్స పొందుతోంది. వారికి అయిదేళ్ల లోపు ఉన్న కుమారుడు, కుమార్తె ఉన్నారు.

450 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: పోలీసు - రవాణా శాఖలు సంయుక్తంగా తిరుపతి గరుడ వారధిపై మంగళవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు చేపట్టాయి. హెల్మెట్ ధరించని 450 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ. 4.50 లక్షల జరిమానా విధించారు. హెల్మెట్ వినియోగంపై అవగాహన.. రోడ్డు భద్రతను పెంపొందించడంలో భాగంగా డీటీవో కొర్రపాటి మురళీమోహన్, డీఎస్పీ కొండయ్య ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీలకు భయపడి కాకుండా ప్రాణరక్షణకు హెల్మెట్ ధరించాలని హితవు పలికారు. ఎంవీఐలు అతికానాజ్, శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, సుబ్రహ్మణ్యం, రమణనాయక్, ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత, ట్రాఫిక్ సీఐ భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తున్న డీటీసీ, పోలీసులు

నకిలీ బంగారం తాకట్టుపెట్టి రూ.5.24 లక్షల కాజేత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నకిలీ బంగారు నగలు కుదువపెట్టి రూ. 5.24 లక్షలు కాజేసిన వైనం వెలుగులోకి వచ్చింది. తిరుపతి లక్ష్మీపురం కూడలిలోని భవాని పాన్ బ్రోకర్, దేవేంద్ర పాన్ బ్రోకర్, ఎల్ఎస్ నగర్‌లోని వినాయక కుదువ దుకాణాలకు సోమవారం ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆర్థిక అవసరాల నిమిత్తం సొంత నగలు కుదువ పెట్టాలని నమ్మించారు. వారు హాల్‌మార్క్‌ను చూసి అసలు బంగారు నగలుగా భావించి కుదువ పెట్టుకున్నారు. వరుసగా మూడు దుకాణాలకు వెళ్లి నగదు తీసుకున్నారు. ఆ సమయంలో తాము మదనపల్లి సీటీఎంకు చెందిన అంకిత, శెట్టిపల్లి అశోక్‌కుమార్‌లుగా ఆధార్‌కార్డులు చూపారు. ఆలస్యంగా నగలను పరిశీలించిన దుకాణదారులు అవి నకిలీగా గుర్తించారు. నిందితుల ఫొటోలు, వీడియోలతో తిరుపతి తూర్పు పోలీసులను ఆశ్రయించారు.

ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి రూ.2 లక్షలు..

తిరుపతి(నేరవిభాగం): విశ్రాంత మున్సిపల్ అధికారిని బెదిరించి సైబర్ నేరగాళ్లు రూ.2 లక్షలు కాజేశారు. అలిపిరి సీఐ రామ్‌కిషోర్ వివరాల మేరకు.. 'తిరుపతికి చెందిన వెంకటరమణ కర్నూలు కార్పొరేషన్‌లో డిప్యూటీ సిటీ ప్లానర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆయనకు ఈనెల 20వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీగా పరిచయం చేసుకున్నారు. సర్వీసు సమయంలో లంచాలు తీసుకున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, రూ.5 లక్షలు చెల్లించకపోతే ఉన్నతాధికారులకు నివేదిక పంపి పెన్షన్ ప్రయోజనాలు నిలిపివేస్తామంటూ బెదిరించారు. భయపడిన బాధితుడు వారు సూచించిన ఫోన్ నంబరుకు ఆన్‌లైన్ ద్వారా రూ.2 లక్షలు బదిలీ చేశారు. మరుసటి రోజు మరో నంబరు నుంచి ఫోన్‌చేసి మిగిలిన రూ.3 లక్షలు పంపాలని బెదిరించారు. మోసానికి గురైనట్లు గుర్తించిన బాధితుడు ఫిర్యాదు చేశారు.

EENADU Classifieds
FINANCIAL SERVICES | REAL ESTATE | LAND FOR SALE | HOUSE FOR SALE | GENERAL | PERSONAL CLASSIFIEDS | JOBS | CHANGE OF NAME | PEOPLE CARE | OLD AGE HOME
FINANCIAL SERVICES: ...LAP, బిజినెస్, వ్యవసాయ, ... 7% వడ్డీ. ... 89619 20779
GENERAL: శ్రీకాళహస్తి - పానగల్ రైల్వేస్టేషన్ ... 3 ఎకరాల స్థలం అమ్మబడును. Cont: 99630 46149, 91775 83676
CHANGE OF NAME: I Prasad Kumar S/o Marnapalli Gantlappa R/o 14-483/9, Marrimanu street, H P Road, Kuppam - 517425 have changed my name to Marnapalli Gantlappa Prasad Kumar
I Marnepalli Prasad Sujith S/o Marnapalli Gantlappa Prasad Kumar R/o 14-483/9, Marrimanu street, H P Road, Kuppam - 517425 have changed my name to Marnapalli Prasad Sujith
HOUSE FOR SALE: House for sale in Palamaner. Rk Street, Next to Market committee; Site (31x60)-1860 Sqft; G+1 Floors; 5 BHK + 6 T; Borewell 24 hrs water, Municipal water connection also; Kindly No agents please; Quality Construction. Price: 75 Lakhs Non-Negotiable. PREM: 8660378578
JOBS: ... 96404 00073, 98485 71888
తిరుపతిలో ఇంటి పని ... 98491 78263
OLD AGE HOME: ... 78484, 99121 47879
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-, Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- ... 80085 13290 ... B/W: రూ. 600, Colour: రూ. 800. ప్రకటనలపై 5% GST అదనం